


తిరుమలలో గోగర్భం జలాశయం గేట్లు ఎత్తివేత

ప్రజాశక్తి తిరుమల

తిరుమల శ్రీవారి క్షేత్రంలో జలకళ సంతరించుకుంది.. మాండౌస్ తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు అన్ని ప్రధాన జలాశయాలు నిండాయి..సోమవారం మాధ్యాహ్నానికి గోగర్భం పూర్తి స్థాయిలో నిండిపోవడంతో నీటి శాఖ అధికారులు గేట్లను ఎత్తివేసి నీటిని వదిలారు..ఇన్ ఫ్లోను అంచనా వేసి ఒక గేటును ఎత్తారు..ఇప్పటికే పాపనాశనం, కుమార ధార, పసుపు ధార జలాశయాలు నిండాయి..



కార్మికోద్యమ వృద్ధికై...పోరాటాలు తీవ్రతరం

సిఐటియు జిల్లా మహాసభలో సిహెచ్ నర్సింగరావు



ప్రసంగిస్తున్న నర్సింగరావు

ప్రజాశక్తి - తిరుపతి

తిరుపతి జిల్లాలో కార్మికోద్యమ వద్ధికై రాజీలేని పోరాటాలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. యశోద నగర్ లోని ఎం.బి.భవన్లో సోమవారం రెండో రోజు సిఐటియు జిల్లా ప్రతినిధుల సభలో ఆయన ప్రసంగించారు. తిరుపతి జిల్లాలో కార్మిక సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని, ప్రశ్నిస్తున్న వారిని వేధింపులకు గురి చేస్తున్నారని, నిర్బంధం తీవ్రత పెరిగిందని ఆయన ఆరోపించారు. టిటిడి, రైల్వే, విద్యుత్తు, భారీ పరిశ్రమలలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని, ప్రశ్నించడానికి వీలు లేకుండా అణిచివేయడానికి రాజ్యం ప్రయత్నిస్తున్నదని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరింత అధికమైందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయని ముఖ్యమంత్రి యజమానుల పక్షం వహిస్తూ, కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. 15 సంవత్సరాల కిందట కనీస వేతనాల నిర్ణయం జరిగిందని నేటికీ 70 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల పెంపుదల జరగలేదని ఆరోపించారు. ఆఖరుకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న సంస్థల్లో సైతం కార్మికులకు న్యాయం జరగలేదని, వేతనాలు పెరగలేదని తీవ్రంగా విమర్శించారు. రెండు లక్షల 40వేల మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల్ని తొలగించాలన్న ప్రయత్నం అందులో భాగమేనని విమర్శించారు. ఒకే గూడు కింద పనిచేస్తున్న టీటీడీ అటవీ కార్మికులు 362 మందిలో 162 మందిని పర్మినెంట్ చేసి రెండు వందల మంది హక్కులను హరించడం ధార్మిక సంస్థ చేయాల్సిన పనేనా? అని ఆయన ప్రశ్నించారు. తిరుపతి జిల్లాలోని తూర్పు ప్రాంతాల్లో పరిశ్రమలు పెద్ద ఎత్తున ఉన్నాయని లక్షలాదిమంది వలస కూలీలు పనిచేస్తున్నారని, వీరికి ఎవరికీ చట్టాలు వర్తించడం లేదని, శ్రమ దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో పారిశ్రామికరంగంలోనూ, ఆటో, బిల్డింగ్, హాకర్స్ వంటి అసంఘటితరంగాల్లో సైతం సీఐటీయు బలపడాలన్నారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి గత మహాసభ నుంచి నేటి వరకు నిర్వహించిన కార్యక్రమాల సమీక్షను, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లాలోని 21 ప్రాంతాలు పలు రంగాల నుంచి ప్రతినిధులు నివేదికపై చర్చలో పాల్గొని నివేదికను బలపరిచారు. కార్మిక సమస్యలపై 13 తీర్మానాలను ఆమోదించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా మల్లారపు నాగార్జున, కెఎన్ఎన్ ప్రసాదరావు, పద్మ లీల వ్యవహరించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్ కుమార్, కోశాధికారి జి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు వి.నాగరాజు పాల్గొన్నారు.

మహాసభ ఆమోదించిన తీర్మానాలు

- తిరుపతి జిల్లాలో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలి.
- టీటీడీ , స్విమ్స్, రుయా, మెటర్నిటీ, ఆయుర్వేద ఆసుపత్రులు, యూనివర్సిటీలు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి.
- ప్రత్యేక ఆర్థిక మండళ్లు, పారిశ్రామికవాడలో స్థానికులకు 75% ఉద్యోగాలను ఇవ్వాలి.
- కార్మిక ఉద్యమంపై ప్రభుత్వం విధిస్తున్న నిర్బంధాన్ని ఆపాలి. కార్మిక నేతలపై పెడుతున్న అక్రమ కేసులను ఎత్తేయాలి.
- తుఫాన్ బాధిత ప్రజలను ఆదుకుని బాధితులకు తక్షణ సాయం కింద 25 వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించాలి. పంటను నష్టపోయిన రైతులకు యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం చెల్లించాలి.
- టిటిడి ఉద్యోగులకు కేటాయించిన 300 ఎకరాల లో వెంటనే ఇళ్ల స్థలాలను అభివద్ధి చేసి ఇవ్వాలి. టిటిడిలో ఉన్న కార్మిక నాయకులపై నిర్బంధాలను తొలగించాలి. ఉద్యోగుల పైన ఉన్న తీవ్రమైన పనిభారం, ఒత్తిడిని తగ్గించి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
- భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించాలి.
- తిరుపతి జిల్లాలో లక్షలాదిగ ఉన్న ఆటో డ్రైవర్ సమస్యలను పరిష్కరించి వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి.
- తిరుపతిలో నూతన ఆర్టీసీ హాస్పిటల్ ను నిర్మించాలి. అలాగే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి. ఆన్ కాల్ డ్రైవర్స్ ను ఆదుకొని వారిపై కొనసాగుతున్న వేధింపులను అరికట్టాలి. విద్యుత్ బస్సుల పేరుతో కార్పొరేట్లకు అప్పగించి ప్రైవేటీకరణకు తెరలేపడాన్ని నిలిపివేయాలి.
- దళిత క్రైస్తవులకు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కొనసాగించాలి.
- ఎస్ ఇజడ్ లలో జరుగుతున్న అరాచకాలను అరికట్టి కార్మికులకు ఆయా కంపెనీ నుంచి చట్టబద్ధంగా రావలసిన పిఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలను అమలు చేయాలి.
- హాకర్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వమే వారికి సబ్సిడీ రుణాలు, ముద్ర లోన్లు ఇచ్చి వీధి వ్యాపారస్తుల్ని ఆదుకోవాలి.
- పవర్ లూమ్ కార్మికులకు తమిళనాడు తరహాలో 500 యూనిట్ల ఉచిత విద్యుత్తును ఇవ్వాలి. సబ్సిడీలు ఇచ్చి కార్మికులకు చేయూతనివ్వాలి.

నష్టాల అంచనా పారదర్శకంగా ఉండాలి

పునరావాస కేంద్రాల్లో సాయం అందించాలి
పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
లబ్ధిదారుల జాబితా సచివాలయాల్లో ప్రదర్శించాలి
వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెంకటరమణారెడ్డి


ఆవు మృతి



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, యంత్రాంగం

మాండూస్ తుపాను నేపథ్యంలో అధికారులు అందరూ బాగా పనిచేశారని, నేటి సాయంత్రానికి వర్షాలు ఆగనున్నాయని, పారిశు ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, నష్టం అంచనాలను పారదర్శకంగా వేయాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిఎం ఆదేశాల మేరకు సహాచ చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మానవతా దృక్పథంతో పరిహారం అందించాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి ఒకరైతే వెయ్యి, కుటుంబానికైతే రెండువేలు ఇవ్వాలన్నారు. తుపాను వల్ల ఇళ్లల్లో నీరు చేరిన ప్రతి ఒక్కరికీ నిత్యావసర వస్తువులు అందించాలన్నారు. అర్హతగల వారికి తప్పనిసరిగా సాయం చేయాలని, ఫిర్యాదులు వస్తే విజిలెన్స్ విచారణ ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు పశువులు ఏడు, దూడలు 9, గొర్రెలు 13 చనిపోయినట్లు ప్రాథమిక అంచనాలలో తెలిపిన మేరకు ప రిహారం 24 గంటల్లోపు అందజేయాలన్నారు. 159 గృహాలు దెబ్బతిన్నాయనే అంచనా మేరకు పరిహారం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ, సిరికల్చర్ సంయుక్తంగా పంట నష్టాల అంచనాలను ఈనెల 14-21 లోపు పూర్తి చేయాలన్నారు. పూర్తయిన జాబితా ఈనెల 22-26 వరకు సోషల్ ఆడిట్ జరపాలన్నారు. పంటలు వేసి తుపాను వల్ల నష్టపోయిన రైతులకు విత్తనాలను 80 శాతం సబ్సిడీతో అందించాలని సిఎం సూచించారని, ఈ మేరకు సిద్ధం చేసి జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. పాడైన రోడ్లను వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేసి పునరుద్ధరించాలన్నారు. ఏ గ్రామానికీ విద్యుత్ లేదనే సమాచారం రాకూడదన్నారు. చెరువులు, ప్రాజెక్టుల్లో ప్రమాదకర స్థాయి ఉందేమో పరిశీలించాలన్నారు.

జేసీ డీకె బాలాజీ మాట్లాడుతూ మంగళవారం ఉదయం సిఎం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఇళ్లల్లో నీరు చేరి ఉంటేనే నిత్యావసర వస్తువులు అందిస్తామన్నారు. ఈ రెండు మూడు రోజుల వర్షంలో ఉన్న కుటుంబాల వివరాలను 2,917అని చూపించామన్నారు. వీరికి నిత్యావసర వస్తువులను అందించాలన్నారు. జిల్లాలో 17 మండలాల్లో 20 సెంటీమీటర్లు, మరో 17 మండలాల్లో 10-20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. అన్ని ప్రాజెక్టుల్లోకి నీరు వచ్చి చేరింది. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ అధికారి రాజశేఖర్‌రెడ్డి, ఆర్ అండ్ బి సుధాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ శంకర్ నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ విజయ్‌కుమార్, వ్యవసాయ అధికారి ప్రసాదరావు, హార్టికల్చర్ దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

పాకాల మండలంలో టమోటా ఎనిమిది ఎకరాలు, కాకర మూడు ఎకరాలు, చేమంతి ఎకరా పంట నష్టం జరిగిందని మండల ఉద్యాన అధికారిణి శైలజ అన్నారు. పంచాయతీ సెక్రటరీ మేనకతో కలిసి సోమవారం పరిశీలించారు. పాకాల, చంద్రగిరి మండలాల్లో మామిటి తోటల్లో 11వేల ఎకరాలు ఉన్నాయని, వర్షానికి ఎక్కువ చిగుళ్లు వచ్చే అవకాశం ఉన్నందున రెండుసార్లు తేలికపాటి దుక్కులు చేసుకోవాలన్నారు. చిగుళ్ల రాకుండా మామిడి పూత రావడానికి మల్టీ కె 10 గ్రామాలు, బోరాన్ రెండు గ్రాములు, మంకోజెట్ లీటర్ నీటికి రెండు గ్రామాలు, మోనోక్రోటోపాస్ 1.6 మిల్లీలీటర్లు, అజాడిరక్టిన్, జిగురు కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. కెవిబిపురంలో 74 శాతం వర్షపాతం నమోదయ్యింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ వర్షపునీరు నిలిచిపోయింది. పోలీసు స్టేషన్ పక్కన మెయిన్‌రోడ్డు ఆనుకుని పాడుబడ్డ భవనంలో చిన్నారులకు వైద్యం అందిస్తూ ఉన్నారు. వర్షంతో ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

పంట ముంచిన నాశిరకం విత్తనాలు

తహశీల్దార్‌కు అర్జీ ఇచ్చిన రైతులు

ప్రజాశక్తి - పిచ్చాటూరు

మండలంలో మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న తుపానుకు వేరుశనగ పంట దెబ్బతింది. ప్రభుత్వం పంపిణీ చేసిన విత్తనాలు నాణ్యత లేకపోవడంతో మొలకలు సరిగ్గా రాలేదు.



దీంతో దళారుల వద్ద 40 కేజీల బస్తా రూ.3,800 పెట్టి కొనుగోలు చేశారు. ఎకరాకు కనీసం నాలుగు బస్తాలు అవసరం అవుతుంది. దున్నకం, ఎరువులు, కూలీలు కలిపి 40వేల పైనే ఎకరాకు ఖర్చు పెట్టారు. అయితే వర్షానికి మొలకలు మునిగిపోయి కుళ్లిపోవడంతో రైతు నెత్తిన పిడుగు పడినట్లయ్యింది. పొలం చుట్టూ తిరుగుతూ నిల్వ నీటిని బయటకు పంపించే ప్రయత్నం చేస్తున్నారు. వేలూరు గ్రామానికి చెందిన సర్పంచి సెల్విశేఖర్ గ్రామ ప్రజలతో కలిసి తహశీల్దార్ మదుసూదన్‌రావుకు అర్జీని సోమవారం సమర్పించారు. తమ గ్రామంలో వర్షపు నీటి వల్ల అనేక ఇళ్లు ఉరుస్తున్నాయని, డ్రైనేజి పొంగి ప్రవహిస్తోందని, పంట నష్టపోయామని పేర్కొన్నారు.

రెండువేల ఎకరాల్లో నీటమునిగిన నారుమళ్లు

ప్రజాశక్తి - చిల్లకూరు



చిల్లకూరు మండల పరిధిలో దాదాపు రెండు వేల ఎకరాల్లో వరి నారుమళ్లు నీట మునిగాయని వ్యవసాయ అధికారి భవాని తెలిపారు. రైతులు దిక్కుతోచని స్థితిలో పొలాల్లోకి, ఇంటికి తిరుగుతున్నారు. ఏమిచేయాలో దారి కనిపించడం లేదని వాపోతునానరు. నారుమళ్లు వేసి నూతనంగా పైరు పెట్టిన పంటలు అనుకున్న విధంగా దిగుబడులు రావని ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు పదివేల నష్టం వాటిల్లిందని ముత్యాలపాడు, గుమ్మలదెబ్బ, తమ్మినపట్నం రైతులు రామిరెడ్డి, కోట నారాయణ, కోట మణి, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

చీకట్లో మగ్గుతున్న గుత్తివారిపల్లి

ప్రజాశక్తి - రేణిగుంట

మండలంలోని గుత్తివారిపల్లి పంచాయతీలో ఈనెల 8వ తేదీ నుంచి ఇప్పటివరకూ గుత్తివారిపల్లి గ్రామానికి, ఎస్సీఎస్టీ కాలనీలకు కరెంట్ సౌకర్యం లేక చీకట్లో మగ్గుతున్నారు. కరెంట్ సౌకర్యం కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎంపిడిఒ, ఎంఆర్ఒ, కరెంట్ డిపార్టుమెంట్ ఎఇ, సచివాలయ అధికారులు ఎవరూ పట్టించుకోలేదని రూరల్ శాఖ కార్యదర్శి ఎం.చేరాలయ్య మండిపడ్డారు. ఐదు రోజులుగా కరెంట్ కోతతో చీకట్లో మగ్గుతున్నామని, తాగునీటి సమస్య ఉందన్నారు. మరో పక్క రైతులకు సంబంధించిన అరటితోటలు విరిగిపడి పంట నష్టంతో రైతులు గోడు విలపిస్తున్నారు. దాదాపు 25 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. యుద్ధప్రాతిపదికన గుత్తివారిపల్లి గ్రామానికి కరెంట్ సౌకర్యం పునరుద్ధరించాలని, పంట నష్టపరిహారం చెల్లించాలని కె.సెల్వరాజ్, మండల కార్యదర్శి కె.హరినాథ్ డిమాండ్‌చేశారు..

తలకోనలో నూతన నవగ్రహ విగ్రహాలు ఏర్పాటు



ప్రజాశక్తి-యర్రావారిపాలెం

ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం 6గంటల ప్రాంతంలో నూతన నవగ్రహ విగ్రహలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరయ్యి నవగ్రహ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కోనేరు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. వైసీపీ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా దుశ్శాలువాతో సత్కరించారు. జలపాతానికి వెళ్లే దారి అభివద్ధికి త్వరలో మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా తలకోన నాలుగు మాడ వీధుల అభివద్ధికి అన్ని విధాల ఆర్థికంగా ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు కార్య నిర్వహణ అధికారి జయ కుమార్ పాల్గొన్నారు.

గతం పునరావృతమైతే కఠిన చర్యలు


35 మంది స్మగ్లర్లు ఎస్పి ఎదుట బైండోవర్

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

గతం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇకనుంచైనా మంచిమార్గంలో నడవాలని టాస్క్‌ఫోర్స్ ఎస్పి చక్రవర్తి అన్నారు. జాతి సంపదగా గుర్తించబడిన ఎర్రచందనాన్ని బయటి వ్యక్తులు అక్రమంగా దోచుకోడానికి ప్రయత్నాలు చేస్తుంటే అటువంటి వారికి సహకరించి స్మగ్లర్లతో చేయి కలపడం చట్టరీత్యా నేరమన్నారు. ఇకపై ఇలాంటివి ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సోమవారం తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన ఎర్రచందనం స్మగర్లు 35 మంది టాస్క్‌ఫోర్స్ ఎస్పి ఎదుట బైండోవర్ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో అరెస్టయ్యి, జైలు జీవితం గడపడం దుర్భరమన్నారు. మరోసారి నేరాలకు పాల్పడితే లక్ష రూపాయలు జరిమానా విధించి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లడం వల్ల కుటుంబాలు ఇబ్బందుల్లో పడతాయన్నారు. ఎర్రచందనం కోసం ఎవరైతే సంప్రదిస్తారో వారి వివరాలను టాస్క్‌ఫోర్స్‌కు ఇస్తే ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. నేరాలు చేసి జీవించే బదులుగా చిన్నపాటి వ్యాపారం చేసుకోవచ్చని, లేదా ప్రత్యామ్నాయంగా ఉద్యోగం చేసుకుంటే ప్రశాంత జీవనం చేసుకోవచ్చన్నారు. రాబోయే రోజుల్లో సమాజంలో మంచి వ్యక్తులుగా పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు.



పీజీ పరీక్ష రాస్తున్న సుప్రజ



ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో యుజి, పిజి పరీక్షలను ప్రకాశం భవనంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఎంఏ సోషియాలజీ పరీక్షలను సుప్రజ రాశారు. సాధారణ విద్యార్థులతో పాటు ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ పరీక్షలకు హాజరై ఎంతో నిబద్ధతతో ఓపికగా అందరికీ ఆదర్శంగా నిజాయితీగా పరీక్షలు రాయడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఒక ఉన్నత స్థాయి పోలీస్ అధికారి సాధారణ విద్యార్థి లాగా పరీక్షలు రాస్తుండడం పలువురికి ఆసక్తిని కలిగిస్తుంది. గతంలో తిరుపతి పరిపాలన విభాగం అడిషనల్ ఎస్పీగా సుప్రజ పనిచేశారు. ప్రస్తుతం విజయవాడలోని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ డిపార్ట్మెంట్ విభాగంలో ఎస్పీగా పని చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో లడ్డూలు... అవాస్తవ ప్రచారం

ప్రజాశక్తి - తిరుమల

టిటిడి వెబ్ సైట్ ద్వారా లడ్డూలు ఆన్ లైన్ లో బుక్ చేసుకోవచ్చని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవం, భక్తులు నమ్మరాదని టిటిడి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. టిటిడి వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో భక్తులు దర్శన టికెట్ బుక్ చేసుకునే సమయంలోనే పరిమితంగా అదనపు లడ్డూలు బుక్ చేసుకునే అవకాశం ఉంది. అంతేకానీ దర్శనంతో సంబంధం లేకుండా లడ్డూలు టిటిడి వెబ్ సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చని జరుగుతున్న ప్రచారాన్ని భక్తులు నమ్మవద్దని విజ్ఞప్తి. ఇలాంటి అవాస్తవ ప్రచారాలు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'స్పందన' అర్జీలను పరిష్కరించాలి :కలెక్టర్


ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి మొత్తం అర్జీలు 61 అందాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ తెలిపారు.

తిరుపతి కాటన్‌మిల్లును పునరుద్ధరించండి : ఎంపి

తిరుపతి టౌన్ : తిరుపతి కాటన్‌మిల్లును పునరుద్ధరించి టెక్స్‌టైల్ రంగానికి ప్రాముఖ్యత ఇవ్వాలని ఎంపి గురుమూర్తి అన్నారు. తద్వారా వెయ్యి కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. పునరుద్ధరణకు తగినంత పెట్టుబడి అవసరమన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కరోనా సమయంలో టెక్స్‌టైల్ రంగం కుదేలయ్యిందని, లాక్‌డౌన్ తరువాత సైతం తిరిగిపుంజుకోలేదని తెలిపారు. ఎపుడో మూతబడిన పరిశ్రమను పునరుద్ధరించి నిరుద్యోగ సమస్య తీర్చాలని కోరారు.





వైకుంఠ ఏకాదశికి భక్తులకు సౌకర్యాలు : జేఈవో

ప్రజాశక్తి - తిరుమల

టిటిడి స్థానిక ఆలయాలు, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, ముంబయి మెట్రో నగరాల్లోని శ్రీవారి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడానికి ఏర్పాట్లు చేపట్టాలని జెఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. విఐపిల రాక సందర్భంగా సామాన్య భక్తుల క్యూలైన్లు నిలపకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు.వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సోమవారం జెఈవో వివిధ ఆలయాల డెప్యూటీ ఈవోలు ఇతర అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసమంగాపురం, అప్పలాయగుంట ఆలయాలకు వైకుంఠ ఏకాదశి రోజున పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశముందన్నారు. అలాగే చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం, అమరావతి ఆలయాలకు కూడా భక్తులు భారీగా వస్తారని చెప్పారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, విఐపిలకు నిర్దేశిత సమయం కేటాయించి దర్శనం కల్పించడం ద్వారా సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. స్థానిక సలహా మండళ్లతో చర్చించి, స్థానిక అధికారులు, పోలీసుల సహకారంతో వైకుంఠ ఏకాదశి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి భక్తుడికీ ప్రసాదం అందేలా దిట్టం సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.సీతంపేట, రంపచోడవరం, చెన్నై, జమ్మూ ఆలయాల నిర్మాణం త్వరగా పూర్తిచేసి మహాసంప్రోక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల పర్యవేక్షణకు తిరుపతిలో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వకుళమాత ఆలయం వద్ద మరుగుదొడ్లు ఇతర అభివద్ధిపనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఇలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, విజివో మనోహర్‌తోపాటు ఆలయాల డెప్యూటీ ఈవోలు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

'స్పందన' ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కారం : మేయర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులు ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించాలని నగరపాలక అధికారులను నగర పాలక మేయర్ డాక్టర్ శిరీష ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం స్పందన కార్యక్రమం లో వచ్చిన అర్జీలు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధిలోపల సమస్యలను పరిష్కరించాలని అధికారులను మేయర్ శిరీష ఆదేశించారు.తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అదేవిధంగా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి స్పందన కార్యక్రమం జరిగింది. ఎం ఆర్ పల్లి నుండి తెలుగుగంగ సరఫరా పైప్ లైన్ వేయాలని కోరారు. కేశవాయనగుంట కాలువలు శుభ్రం చేయాలని కోరారు. గొల్లవానికుంట మాస్టర్ ప్లాన్ రోడ్డు కొరకు టి.డి.ఆర్ బాండ్ ఇప్పించవలసిందిగా కోరారు. మొత్తం 20 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ముద్ర నారాయణ, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, యం.ఈ. వెంకట్రామ్ రెడ్డి, డిసిపి దేవి కుమారి, హెల్త్ ఆఫీసర్ హరికష్ణ, రెవెన్యూ అధికారి కె.యల్. వర్మ, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు..

కరకంబాడి విద్యార్థుల ఎంపిక



ప్రజాశక్తి-రేణిగుంట : కరకంబాడి విద్యార్థులు ఈనెల 8వ తేదీ కుప్పంలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ అండర్ -17 పోటీలలో కే.పర్ణిక (9వ తరగతి), చంద్రగిరిలో జరిగిన జిల్లా స్థాయి హాకీ అండర్ -14 పోటీలలో విద్యార్థినులు కేజాహ్నవి(9), ఎస్ యోగిని(7) రాష్ట్ర స్థాయికి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కరకంబాడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమవారం తీగల ఆనంద్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇ.రెడ్డయ్య ఉపాధ్యాయులు మురళి, భాగ్య శేఖర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, జహంగీర్, ముత్యాల రెడ్డి, మురళి గోపి, సురేంద్ర, సురేష్, రాధాకృష్ణ, రషీద్ తదితరులు అభినందించారు. త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో విజయం సాధించి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

జిల్లాస్థాయి కరాటే పోటీల్లో..

'రెయిన్‌బో' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-రేణిగుంట : బోధిధర్మ సిట్రోరై జిల్లాస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలను తిరుపతిలో నిర్వహించారు. ఆ పోటీల్లో రేణిగుంట రెయిన్‌బో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్యం పథకాలు సాధించారు. ఈ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారని విద్యార్థులకు కరాటే మాస్టర్ కుమార్‌ని రెయిన్‌బో స్కూల్ అధినేత అతావుల్లా ఖాన్ సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధే ధ్యేయం



ప్రజాశక్తి -తొట్టంబేడు: పంచాయతీల అభివృద్ధే మనందరి ధ్యేయమని ఎంపీపీ ఉన్నం నిర్మల అన్నారు. సోమవారం ఆమె మండలంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఆయా పంచాయతీల, ఎంపీటీసీలు సర్పంచులు, పంచాయితీ సెక్రటరీలు, పలు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరం గాను పంచాయితీ అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. కొంతమంది అధికారులు, సర్పంచ్‌తో పాటు శాఖగా ఏర్పడి ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలో ముందుగా చర్చించుకుని వాటిని అమలుపరిచే విధంగా చర్యలు తీర్చుకోవాలన్నారు. పంచాయతీల సమస్యలను గుర్తించి ఆయా శాఖల అధికారులతో చర్చించి వెంటనే పరిష్కారం చేసే విధంగా మార్గాన్ని చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసుదేవ నాయుడు, వైస్ ఎంపీపీ మల్లికమ్మ, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ తరునాక్షి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జెడి రాజశేఖర్ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-బిఎన్‌కండ్రిగ: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నెలవాయి ఎంపీటీసీ మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో జెడి రాజశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనోహర్ నాయుడు మాట్లాడుతూ జెడి రాజశేఖర్ జెడి ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 10 కేజీల కేకును కట్ చేసి, బన్ను రొట్టెలను, మిఠాయిలను, అరటి పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌కండ్రిగ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రమేష్, నెలవాయి పంచాయతీ మల్లికార్జున నాయుడు, మునెయ్య నాయుడు, ఉషారాణి, చిన్నారావు నాయుడు, తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'శ్రీవిద్య'లో విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని గోవింద పాలెంలో శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డిసి), శ్రీవిద్యా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గత నవంబర్ మాసంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన సాఫ్ట్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌కు సంబంధించిన ట్రైనింగ్ ప్రోగ్రాంలో 362 మంది విద్యార్థులు వారం రోజులపాటు ట్రైనింగ్ తీసుకున్నారు. సోమవారం శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ ఆనంగి హరి, ఎం.పి.పి మునివేలమ్మ, మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ప్రతినిధుల సమక్షంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యం, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి వర్మ, అధ్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎస్ఐ రామకృష్ణ



ప్రజాశక్తి-పాకాల: మాండూస్ తుపాన్ కారణంగా మండలం లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డి.ఎస్.పి నరసప్ప ఆదేశాల మేరకు, సి.ఐ రాజశేఖర్ సూచనలతో పాకాల ఎస్.ఐ రామకృష్ణ సోమవారం మీడియా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు గ్రామాలలోని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అన్నారు. మండలంలో ఎక్కడ ఏమి జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని అన్నారు. వర్షం కారణంగా రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయి కాబట్టి వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : మంత్రి రోజా



గడపగడప కార్యక్రమంలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి ఆర్కే రోజా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ప్రతి ఒక్కరికీ సంక్షేమ కార్యక్రమాలు అందేలా చూసేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నారని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. సోమవారం నిండ్ర మండలం ఆత్తూరు సచివాలయం పరిధిలోని ఆత్తూరు బీసీ కాలనీ, ఆత్తూరు విలేజ్, ఒరురు పేట ఎస్సీ, ఒరురు పేట బీసీ గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా దళిత, గిరిజన, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో -ఆప్షన్ సభ్యులు, రాష్ట్ర డైరెక్టర్లు, ఆలయ కమిటీ ఛైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్డీవో కిరణ్ కుమార్ సేవలు స్ఫూర్తిదాయకం



ప్రజాశక్తి-గూడూరు రూరల్: మాండోస్ తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షాలను సైతం లెక్కచేయకుండా గూడూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో పర్యటించి ప్రజలకు, రైతులకు భరోసా కల్పించి రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం అందుబాటులో ఉంది ఎవరూ భయపడ్డ వద్దు అంటూ ధైర్యం చెప్పి అధికారులను అప్రమత్తం చేస్తూ ఆయన చేసిన సేవలు స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని ప్రజలు అభినందిస్తున్నారు.

డయాబెటిస్ పేషెంట్, గర్భిణిని కాపాడిన ఆర్డీవో

చిల్లకూరు: మండలంలోని తిప్పంటపాలెం గ్రామం జలదిగ్బంధమవ్వడంతో ఎటూవెళ్లలేని స్థితిలో ఉన్నారు. ఈ గ్రామంలో డయాబెటిస్ పేషెంట్, గర్భిణి బాధపడుతున్న విషయం గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి సమాచారం అందగా వెంటనే తన రెవిన్యూ



సిబ్బందితో పేషంట్లను ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది ద్వారా బోట్లు ద్వారా బయటకు తీసుకొచ్చి 108 ద్వారా వారికి వైద్య సేవలు నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.

సమస్యను పరిష్కరించిన ఆర్డీఓ

బాలాయపల్లి : మండలంలోని గోట్టికాడు గ్రామ చెరువు కట్ట వర్షాలకు అధికం నీరు చేరడంతో ఇరిగేషన్ శాఖ ఏఈ శివ ప్రసాద్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లారు. స్పందించిన గూడూరు డివిజన్ ఆర్డీవో కిరణ్ కుమార్ వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి గోంతులోతు నీళ్లలో వెళ్ళి తానే దగ్గర ఉండి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు.

తుపాను బాధితులకు అండగా ఉంటాం

తుపాన్ బాధితులకు అండగా ఉంటామని గూడూర్ ఆర్డీఓ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అక్కంపేట గ్రామంలో నీటి మునకకు గురైన గిరిజనులను పరామర్శించి వారికి బియ్యం అందజేశారు. ఆయన వెంట ఎంపీడీఓ వినిల్ కుమార్, మండల శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

ప్రజాశక్తి-బిఎన్‌కండ్రిగ: మాండూస్ తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఎన్ కండ్రిగ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంయుక్తంగా రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా నాయకులతో పాటు బిఎన్ కండ్రిగ మండలం నుంచి రైతులు తిరుపతి సబ్-కలెక్టర్ కార్యాలయం వద్ద రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. చిన్నాయకుంట, ఆర్.అనంతపురం, గోవిందప్ప నాయుడు, పెద్దపాలు వేడు పంచాయతీల్లో అకాల వర్షాల వల్ల 100 ఎకరాలు ఒరి నీటిమట్టం అయ్యాయని వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

గూడూరు రూరల్: మాండూస్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారం అందించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్.కాలేషా డిమాండ్ చేశారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరి పంట పూర్తిగా ధ్వంసం అయిందన్నారు. అలాగే ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్ మాట్లాడుతూ డివిజన్‌లో వర్షాలకు ధ్వంసమైన రోడ్లను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, ఏఐఎస్ఎఫ్ నాయకులు హేమంత్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఐకానిక్ వెస్పా.. సరికొత్త రంగుల్లో...



ప్రజాశక్తి -తిరుపతి సిటీ : పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇటాలియన్ పియాజియో గ్రూప్ అనుబంధ సంస్థ ఐకానిక్ వెస్పా ఎస్ఎక్స్ఎల్ వేరియంట్‌ల కోసం నాలుగు కొత్త రంగులను విడుదల చేస్తున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్ డియెగో గ్రాఫీ తెలిపారు. కస్టమర్ల నుండి అఖండమైన స్పందన వచ్చిన తర్వాత వెస్పాను రిఫ్రెష్ చేసిన శైలి చైతన్యంతో పరిచయం చేయడానికి సంతోషిస్తున్నామని తెలిపారు. వెస్పా కేవలం స్కూటర్ మాత్రమే కాదు, భారతదేశం నుండి గొప్ప ప్రేమను పొందిన ఇటాలియన్ జీవనశైలి, వారసత్వానికి చిహ్నం అన్నారు. వెస్పా కొత్త కలర్ పోర్ట్‌ఫోలియోతో, తమ కస్టమర్‌లకు వారి వ్యక్తిత్వానికి సరిపోయే ఉత్తమ వేరియంట్‌ను, ఎంచుకోవడానికి తమ రైడర్‌లను ఆశ్చర్యపరిచే కొత్త రైడింగ్ అనుభవాన్ని అందించడానికి అనేక ఎంపికలను అందించాలని తాము లక్ష్యంగా పెట్టుకునాం అన్నారు. వెస్పా ఎస్ ఎక్స్ ఎల్ రేసింగ్ 60ఎస్ నిష్క్రమించే వైట్‌తో పాటు జాడే స్ట్రీక్ కొత్త రంగును ప్రదర్శిస్తుందన్నారు. వెస్పా వేరియంట్‌ల కొత్త రంగులు 1 డిసెంబర్ 2022 నుండి భారతదేశంలోని అన్ని డీలర్‌లలో అందుబాటులో ఉంటాయన్నారు. దీని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంచాయతీ అబివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: 2023-24 ఆర్థిక సంవత్సరం లో గ్రామ పంచాయితీల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పంచాయతీల్లో చేపట్టబోయే పనులు, నిధులు, విధివిధానాలపై సర్పంచ్లు, సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లుకు ఒక్కరోజు అవగాహన శిక్షణ కార్యక్రమం ఎంపిపి యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు సహదేవ రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ దేవేంద్ర బాబు ఈఓఆర్డీ మదనమోహనరాజు ఆధ్వర్యంలో జరిగింది. మండలంలోని అన్ని పంచాయతీల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులు, ప్రణాళికలు, అంచనాలు, నిధులు, ఆన్లైన్ విధానం, మంజూరు తదితరాలపై అవగాహన కల్పించి శిక్షణనిచ్చారు. సెక్రటరీలు మదనమోహనరాజు, సతీష్, రాంమోహన్, డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డిలు కార్యక్రమాలపై సిబ్బందికి అవగాహన కల్పించి శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సతీష్, ఉద్యానశాఖాధికారి శివకుమారి, వ్యవసాయ శాఖాధికారి ధనలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ శశికళ, గ్రామీణ తాగునీటి సరఫరాదికారి శిద్దారెడ్డి, ఎపిఓ కుమారస్వామి, ఎంఈఓ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా ఉంటా : దేవిక చౌదరి



ప్రజాశక్తి -బాలాయపల్లి : మాండూస్ తుపాను కారణంగా అవస్థలుపడుతున్న గిరిజనులు పిల్లలకు అండగా ఉంటామని వైసీపీ నాయకురాలు, మాజీ బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షురాలు రాయి దేవికచౌదరి అన్నారు. సోమవారం మండలంలోని అక్కంపేట గ్రామంలో తుపాను వల్ల ఇల్లు కూలిపోయిన గిరిజనుల సమస్యలను గూడూరు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్ళి వెళ్లి వెంటనే తక్షణ సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సంబంధం లేకుండా తాము స్వయంగా సొంత నిధులతో తుపాను వల్ల నష్టపోయిన గిరిజనులను ఆదుకోవడం జరుగుతుందని ఆర్డీవో సమక్షంలో చెప్పారు. అనంతరం వారికి బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బాపనపల్లి వెంకటసుబ్బయ్య, తహశీసిల్దార్ అజ్మితుల్లఖాన్, ఎంపీడీవో వినీల్ కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

చిత్తూరుఅర్బన్: మాండూస్ తుఫాను ప్రభావం వలన ఆరోగ్య సమస్యలు ఎదురవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి జి. ప్రకాశం తెలియజేశారు. ముఖ్యంగా ఆరోగ్య సిబ్బంది తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలోని ప్రతి ఇంటిని సందర్శించి, వారు ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవా లన్నారు. ఇంటిగ్రేటెడ్ డిసిజ్ సర్వలెన్స్ కార్యక్రమం ద్వారా ఎక్కడైన జ్వరాలు, వాంతులు, విరేచ నాలున్నచో ముందస్తు ప్రణాళికల ద్వారా గుర్తించి తగిన చర్యలు చేపట్టాల న్నారు. నీటి ట్యాంకులను శుభ్రపరచడం, అలాగే క్లోరిన్ మాత్రలను పంచాలన్నారు. గర్భిణీలుటుంటే దగ్గరలోని ఆస్పత్రులకు తరలించాలన్నారు. కాచి వడబోసిన నీటిని తాగాలని, వేడిగా ఉన్న ఆహారాన్ని భుజించాలని తెలిపారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, SRIKALAHASTI
O.S. No. 1 /2022

Between:
Pasupuleti Mukunda ... Plaintiff
And:
Dharmabotla Ramesh Babu ... Defendant

SUMMONS TO DEFENDANT

To
Dharmabotla Ramesh Babu, S/o D. Venkata Subramanyam, Flat No. 329, Radhe Shyam Apartment, Near Sri Bonthalamma Gudi, Mangalam, Tirupati, Tirupati District.
Whereas the above Plaintiff has filed the above Suit against you for recovery of the suit amount and the matter is posted to 22-12-2022 for your appearance either in person or through your counsel at 10.30 a.m., in the above court, in the event of your absence, the matter will be decided exparte.
Date of Hearing : 22-12-2022.
(BY ORDER OF THE COURT)
B.Radhakrishnaiah, B.A., B.L.,
S. Abid, B.Com., LL.B.,
Advocates for Plaintiff.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, SRIKALAHASTI
I.A.NO. 7 /2022
O.S. No. 1 /2022

Between:
Pasupuleti Mukunda ... Petitioner/Plaintiff
And:
Dharmabotla Ramesh Babu ... Respondent/Defendant

NOTICE TO RESPONDENT/DEFENDANT

To
Dharmabotla Ramesh Babu, S/o D. Venkata Subramanyam, Flat No. 329, Radhe Shyam Apartment, Near Sri Bonthalamma Gudi, Mangalam, Tirupati, Tirupati District.
Whereas the above Petitioner/Plaintiff has filed the above Petition against you for Attachment of encashment of leave Salary and other benefits in I.A.No. 7/2022 and in O.S.No. 1/2022 on the file of Senior Civil Judge's Court, Srikalahasti and the matter is posted to 22-12-2022 for your appearance either in person or through your counsel at 10.30 a.m., in the above court in the event of your absence, the matter will be decided exparte.
Date of Hearing : 22-12-2022.
(BY ORDER OF THE COURT)
B.Radhakrishnaiah, B.A., B.L.,
S. Abid, B.Com., LL.B.,
Advocates for Petitioner/Plaintiff.

వరద బాధితులను ఆదుకోవాలి




ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని వరద బాధితులను వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్.బత్తయ్య నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం చెంచులక్ష్మి కాలనీ, ఈదులగుంట, చంద్ర గోపాలపురం తదితర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన బాధితుల శిబిరంలో వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరాదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలోని చిరు వ్యాపారస్తులు జీవనం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇస్తున్న రూ.వెయ్యి సరిపోదనీ, మరింత సాయమందించాలని కోరారు.

ప్రిన్సిపాల్‌గా స్వర్ణలత బాధ్యతలు స్వీకరణ



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా స్వర్ణలత బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న గోపాల్ రెడ్డి ప్రభుత్వం బదిలీ కారణంగా గుంటూరు జిల్లాకి బదిలీ అయ్యారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా ఐఈవోగా పనిచేస్తున్న స్వర్ణలత పుత్తూరు ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూని యర్ కళాశాలలో పదవి బాధ్యతలను స్వీకరిం చారు. అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

మహిళకు ఆర్థిక సాయం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : నిండ్ర మండలం ఎలకాటూరుకు చెందిన నిరుపేద మహిళ చిట్టెమ్మకు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి కింద రూ.లక్షా 20 వేలను మంజూరు చేశారు చిట్టెమ్మ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందగా, నగరిలోని మంత్రి కార్యాలయంలో బాధితురాలు చిట్టెమ్మకు సోమవారం మంత్రి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అమరరాజా నూతన ప్లాంట్ ఏర్పాటు



ప్రజాశక్తి-రేణిగుంట: అమరరాజా గ్రూప్‌లో రెండవ అతి పెద్ద అనుబంధ సంస్థ (యుఎస్‌డీ 1.5 బిలియన్) అయిన మంగళ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంఐఎల్) ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, తెనెపల్లి వద్ద గల మంగళ్ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్‌లో నూతన ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంగళ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ హర్షవర్ధన్ వెల్లడించింది సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ప్లాంట్ ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అమరరాజా మరిన్ని పెట్టుబడులు కొనసాగించడానికి కట్టుబడి ఉన్నామని తెలియచేసారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: రూరల్ మండలంలోని గోపాలకృష్ణాపురం గ్రామపంచాయతీలో తుపాను కారణంగా, 104 ద్వారా గొల్లపల్లి డాక్టర్ల ధనుష్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ డి.వేలాయుధం, పుత్తూరు మండల విస్తరణ అధికారి జి.రవికుమార్, ఏఎన్ఎం మహేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

In the Court of the V Additional District Judge: Tirupati
I.A.No.234/2021, O.S.No. 49/2019

Y.Raghava Reddy & another ...Petitioners/Proposed defendants
V/s
S.Krishnama Naidu & others ...Respondents

NOTICE TO RESPONDENT NO.4 / DEFENDANT NO.3

K.Madhu S/o K.Venkatamuni, Hindu, aged about 63 years, Real estate broker Upparapalem post, Tirupati Urban Mandal, Tirupati District.
Please take notice that the Petitioners/proposed defendants filed the above petition in I.A.No.234/2021 in the above suit and it is posted for your appearance before the aforementioned Hon'ble Court on 22.12.2022 at 10.30 AM either in person or through your counsel. In the event of your failure to appear the matter will be decided in accordance with law.
Hearing Date: 22.12.2022 at 10.30 am
(By Order of the Court)
M.VIJAY SEKHAR
Advocate for plaintiff



85 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- తొట్టంబేడు: మండలంలోని తంగేళ్ల పాలెం సమీపంలో 3860 కేజీల రేషన్ బియ్యాన్ని సోమవారం విజిల్ ఎస్ఐ రామకృష్ణ నాయక్ పట్టుకున్నారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణం నుంచి రేషన్ బియ్యం తరలిస్తున్నారని రహస్య సమాచారం అందడంతో ఆయన సిబ్బందితో మాటువేసి సోమవారం తంగేళ్లపాలెం సమీపంలో టాటా ఏసీని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. టాటా ఏసీతో పాటు చెంచులక్ష్మి కాలనీకి చెందిన సాయికుమార్, మంచినీళ్ల కుంటకు చెందిన ప్రసాద్‌లను కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతం 85 బస్తాలతో పాటు రేషన్ బియ్యం తరలిస్తున్న వారిని కూడా చట్టంపేట ఎస్ఐ రాఘవేంద్రకు అప్పగించారు. రేషన్ బియ్యాన్ని తంగేళ్లపాలెం రేషన్ షాప్‌కి తరలించామని తెలిపారు.

మత్తిచ్చి మస్కా కొట్టింది

- వృద్ధుడి వద్ద బంగారం దోచుకెళ్లిన యువతి
- శ్రీకాళహస్తిలో ఆలస్యంగా వెలుగులోకి..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మత్తు మందిచ్చి ఓ వృద్ధుడి వద్ద యువతి బంగారం, నగదు దోచుకెళ్లిన ఘటన శ్రీకాళహస్తి పట్టణంలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు కథనం మేరకు.. హైదరాబాదుకు చెందిన పెండ్యాల వెంకట లక్ష్మణ్ తిరుమల దర్శనార్థం వచ్చాడు. ఈనెల 9వ తేదీన ముక్కంటి దర్శనార్థం వస్తూ తిరుపతి-శ్రీకాళహస్తి బస్సు ఎక్కాడు. ఈ క్రమంలో ఆయనకు బస్సులో ఓ యువతితో పరిచయం ఏర్పడింది. తానో ఆయుర్వేద వైద్యుడినని యువతితో పరిచయం చేసుకున్నాడు. తనకు ఆరోగ్య సమస్య ఉందనీ, చికిత్స చేయాలని ఆమె ఆయన్ను కోరింది. అందుకు ఒప్పుకున్న వెంకట లక్ష్మణ్ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని ఓ లాడ్జిలో అద్దెకు దిగారు. ఈ క్రమంలో ఆ యువతి ఇప్పుడే బయటకెళ్ళొస్తానని చెప్పి ముక్కంటి ఆలయ పులిహోరాలో మత్తుమందు కలిపి తీసుకొచ్చి అతనికిచ్చింది. ఈ క్రమంలో పులిహోరా తిన్న వెంకట లక్ష్మణ్ మత్తులోకి జారుకున్నాడు. ఇదే అదునుగా ఆ యువతి వెంకట లక్ష్మణ్ దగ్గర ఉన్న ఆరున్నర సవర్ల బంగారం, రూ.20వేలు నగదు, సెల్ ఫోన్ తీసుకుని ఉడాయించింది. మరుసటి రోజు ఉదయం మత్తు నుంచి చేరుకున్న వెంకట లక్ష్మణ్ యువతి తనకు మస్కా కొట్టిందన్న సంగతిని గుర్తించాడు. సోమవారం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సురుటుపల్లి ఆలయ ట్రస్ట్ బోర్డు..

నియామకానికి నోటిఫికేషన్ జారీ

ప్రజాశక్తి -సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్‌బోర్డు నియామకానికి సోమవారం నోటిఫికేషన్ జారీ అయినట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి కోటి రామచంద్ర రెడ్డి చెప్పారు. ఈ మేరకు కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ నుంచి నోటిఫికేషన్ ఉత్తర్వులు అందినట్టు తెలిపారు. ధర్మకర్తల మండలిలో 9 మంది సభ్యులతో పాటు ఎక్స్‌ఆఫీషియో సభ్యులు ఒకరు ఉంటారన్నారు. నోటిఫికేషన్ జారీ అయిన తేదీ నుంచి 20 రోజుల్లోపు ఆసక్తి ఉన్నవారు తమ దరఖాస్తులను కర్నూలు డిప్యూటీ కమిషనర్‌కు పంపాలన్నారు. కాగా ప్రస్తుత ధర్మకర్తల మండలి పదవీకాలం నవంబర్ ఐదుతో ముగిసింది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పదవుల పందేరం తెరపైకి రావడం, దీనిపై ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నియోజవర్గం లోనే వివిధ మండలాల నాయకుల అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది. ఈ క్రమంలో ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పదవిపై పలువురు ఆశావహుల కన్నుపడింది. దీంతో ఎట్టకేలకు ట్రస్ట్ బోర్డు నియామకానికి సంబంధించి దేవాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేశారు.


సీనియర్ జర్నలిస్ట్ తండ్రి మృతికి సంతాపం



పూలమాలవేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని బ్రాహ్మణ సంఘ వ్యవస్థాపక గౌర వా ధ్యక్షుడు కొండ వజ్జుల సుబ్ర హ్మణ్యం(90) ఆరేటమ్మ కాలనీ తన గృహంలో ఉదయం 6 గంటలకు సీనియర్ రిపోర్టర్ సుమంత్ తండ్రి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. గతంలో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించే వాళ్ళని, విశ్రాంతి ఉద్యోగి ఉన్నారు. విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం కె.నారాయణస్వామి, మంత్రి ఆర్కే రోజా సోదరులు రాంప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంగి హరి సదాశివ స్వామి ఆలయ ఛైర్మన్ కొడగంటి రమేష్ బాబు మృతి చెందిన మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

సునిశిత పరిశీలనతో ఉత్తమ ఫలితాలు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : విద్యార్థుల సామర్థ్యాలపై ఉపాధ్యాయుడికి సునిశిత పరిశీలన ఉంటేనే ఉత్తమ ఫలితాలు సాధించగలమని పుత్తూరు డీఈవో రఘురామయ్య అన్నారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం బోధనా తీరుపై తరగతి గది పరిశీలన" అనే అంశంపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలకు తొమ్మిది రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంక్ నిర్దేశించిన అంశాలను అనుసరించి పాఠశాల పరిశీలకులు తరగతి గదిలో బోధన, అభ్యసన లక్ష్యాలను మదింపు చేయాల్సి ఉంటుందన్నారు. తొమ్మిది రోజుల పాటు ఆర్పీలు అందించే శిక్షణలో అంశాలను అవగాహన చేసుకుని తరగతి గది పరిశీలనలో వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవోలు భువనేశ్వరి , రవీంద్రనాథ్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, బాలయ్య, ఆర్పీలు నసీం ఆలీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Additional Senior Civil Judge: Tirupati
O.S.No. 10/2019

P.Pawan Simha, rep. by his GPA Agent P.Morarji Desai ...Plaintiff
V/s
V.Gangadhar Guptha ...Defendant

SUIT SUMMONS TO DEFENDANT

V.Gangandhara Guptha S/o V.Venugopal Chetty, Business, D.No.83, T.K.Street, Tirupati.
Please take notice that the plaintiff filed the above suit and it is posted for your appearance before the aforementioned Hon'ble Court on 21.12.2022 at 10.30 AM either in person or through your counsel. In the event of your failure to appear the matter will be decided in accordance with law.
Hearing Date: 21.12.2022 at 10.30 am
(By Order of the Court)
M.VIJAY SEKHAR
Advocate for plaintiff